05–02–2020

అమరావతి

## గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థపై

## ముఖ్యమంత్రి శ్రీ వైయస్.జగన్ సమీక్ష

- అమరావతి: సీఎస్ నీలం సాహ్ని సహా వివిధ శాఖల కార్యదర్శులు, అధికారులు హాజరు
- గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థపై అధికారులకు సీఎం ఆదేశాలు
- గ్రామ సచివాలయాల వ్యవస్థ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చింది: సీఎం
- రాష్ట్రంలోని వివిధ వర్గాల ప్రజలకు వివిధ పథకాలు, వివిధ కార్యక్రమాలు చేపడుతున్నాం: సీఎం
- ఆశించిన స్థాయిలో ఫలితాలు అందాలంటే... గ్రామసచివాలయాలు సమర్థవంతంగా పనిచేయాలి: సీఎం
- ఇవి బాగా పనిచేస్తే మన కలలు నిజం అవుతాయి: సీఎం
- సంతృప్త స్థాయిలో కార్యక్రమాలు, పథకాలు అమలవుతాయి: సీఎం
- గ్రామ సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థలను మనం అనుకున్నట్టుగా ఉపయోగిస్తున్నామా?లేదా? అన్నదానిపై సమీక్ష చేయాలి: సీఎం
- ప్రభుత్వంలోని కీలక శాఖలకు చెందిన ప్రతి వ్యక్తీ గ్రామ సచివాలయంలో ఉద్యోగులుగా ఉన్నారు: సీఎం
- వీరంతా కూడా గ్రామ సచివాలయాల్లో కూర్చోవాలి: సీఎం
- రైతు భరోసా కేంద్రాలు వచ్చేంతవరకూ ఆయా విభాగాలకు చెందిన సచివాలయ ఉద్యోగులు కూడా గ్రామసచివాలయాల్లో ఉండాలి: సీఎం
- గ్రామ సచివాలయం నుంచి సంబంధిత పోర్టల్‌లో రిక్వెస్ట్‌రాగానే వెంటనే స్పందించాలి: సీఎం
- ఉదాహరణకు పెన్షన్‌కు సంబంధించిన రిక్వెస్ట్‌వచ్చిందనుకుంటే.. దానిపై సంబంధిత కార్యదర్శి సమీక్ష , పర్యవేక్షణ చేసేలా ఉండాలి: సీఎం

- లేకపోతే దరఖాస్తుదారులది అరణ్య రోదనే అవుతుంది: సీఎం
- గ్రామ, వార్డు సచివాలయాల్లో అందిస్తున్న 541 సేవలను నిర్దేశిత కాలంలోగా అందిస్తామని చెప్పాం: సీఎం
- ఏ సేవలు ఎప్పటిలోగా అందుతాయో గ్రామ సచివాలయాల్లో బోర్డులు కూడా పెడుతున్నాం: సీఎం
- దీన్ని మనం గౌరవించేలా ఉండాలి: సీఎం
- గ్రామ సచివాలయాలనుంచి వచ్చే విజ్ఞాపనలు, దరఖాస్తులకు ప్రతి శాఖకార్యదర్శి ప్రాధాన్యత ఇవ్వాలి: సీఎం
- ప్రతి శాఖలోనూ, విభాగంలోనూ కూడా ఒక వ్యక్తిని ఈ పర్యవేక్షణకోసం పెట్టాలి: సీఎం
- వచ్చే దరఖాస్తులు, విజ్ఞాపనలను పట్టించుకోలేదంటే.. ఆ శాఖలో సమస్య ఉన్నట్టే లెక్క: సీఎం
- ప్రతి విభాగానికి ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఎన్ని విజ్ఞాపనలు గ్రామ సచివాలయం నుంచి వచ్చాయన్న సమాచారం నేరుగా నాకు కూడా వస్తుంది:
- నేరుగా సీఎం కార్యాలయం కూడా చూస్తుంది: సీఎం
- ఈ పర్యవేక్షణ అనేది శాఖల కార్యదర్శులు కూడా చేయాలి: సీఎం
- ఎక్కడైనా ఆలస్యం జరిగితే, సమాజంలో అట్టడుగున ఉన్న బీదవాళ్లు, సామాన్యులు నష్టపోతారు: సీఎం
- న్యాయం జరగాల్సిన సమయంలో జరగకపోతే అదికూడా తప్పే అవుతుంది: సీఎం
- ప్రభుత్వ విభాగాలు సరిగ్గా స్పందించకపోతే... దానివల్ల ఆలస్యం జరిగితే, పేదవాడికి నష్టం జరుగుతుంది. అది మనంచేసిన తప్పే అవుతుంది: సీఎం
- రాబోయే రోజుల్లో మనం ప్రారంభించబోయే పథకాలకు సంబంధించి మార్గదర్శకాలు, అనుసరిస్తున్న విధానాలు, లబ్ధిదారుల ఎంపిక అంతా ఒక ప్రాసెస్ ప్రకారం జరగాలి: సీఎం
- పథకాన్ని అమలు చేయదలుచుకున్న శాఖ నేరుగా మార్గదర్శకాలు, అర్హతలు, అనుసరిస్తున్న విధానాలపై సమాచారాన్ని నేరుగా గ్రామ సచివాలయాలకు పంపించాల్సి ఉంటుంది: సీఎం
- దీనికి సంబంధించిన వివరాలతో పోస్టర్లను రూపొందించి గ్రామ సచివాలయాల్లో అతికిస్తారు: సీఎం

- రేషన్‌కార్డులు, పెన్షన్లు తదితర లబ్ధిదారుల ఎంపిక అత్యంత పారదర్శకంగా జరిగిందని మనం గర్వంగా చెప్పగలం: సీఎం
- ఆ సర్వే పేరు చెప్పి, ఈసర్వే పేరుచెప్పి ఎగ్గొట్టకుండా వాలంటీర్ల సహాయంతో ప్రతి ఇంటికీ వెళ్లి అర్హులను గుర్తిస్తున్నాం: సీఎం
- అర్హులు ఎవ్వరికీ కూడా పథకాలు దక్కకుండా పోయే పరిస్థితి ఉండకూడదు: సీఎం
- ఎవరైనా మిగిలిపోతే... వారు ఎలా దరఖాస్తు చేయాలన్నదానిపై మనం వివరాలు సచివాలయాల్లో ఇస్తున్నాం: సీఎం
- గ్రామ సచివాలయాల్లో ప్రతి రోజూ కూడా స్పందన కార్యక్రమం జరుగుతుంది: సీఎం
- ప్రజలనుంచి దరఖాస్తులు, విజ్ఞాపనపత్రాలను ప్రతిరోజూ తీసుకుంటాం: సీఎం
- తీసుకున్న తర్వాత ఆయా దరఖాస్తులు, విజ్ఞాపనలు నిర్దేశిత సమయంలోగా పరిష్కరించి మంజూరు చేస్తాం: సీఎం
- ఈ సమయంలోగా పనులు జరగకపోతే విశ్వసనీయత పోతుంది: సీఎం
- ప్రజలకిచ్చే రశీదుల ఆధారంగా వారిచ్చిన దరఖాస్తు ఎంతవరకు వచ్చింది? ఎప్పుడు పరిష్కారం అవుతుందన్న దానిపై వారికి ఫోన్‌కాల్స్ పోవాలి: సీఎం
- ప్రజలకందించాల్సిన ముఖ్యమైన సేవలకు సంబంధించి స్టాండర్ట్ ఆపరేషన్ ప్రొసీజర్ ఉండాలి: సీఎం
- ఒక పథకం అమలుకు నెలరోజులు ముందుగా మార్గదర్శకాలు, వాటిపై సచివాలయాల ఉద్యోగుల, వాలంటీర్లకు శిక్షణ పూర్తికావాలి: సీఎం
- దీనివల్ల అర్హుల ఎంపిక సులభంగా, పారదర్శకంతా జరుగుతుంది: సీఎం
- ఈ పథకం అమలుకు తగినట్టుగా గ్రామ సచివాలయ ఉద్యోగులకు, వాలంటీర్లకు తగిన సమాచారం, అర్హతలు, మార్గదర్శకాలపై వారికి విభాగాల వారీగా నిరంతరం శిక్షణ ఇవ్వాలి: సీఎం
- దీనివల్ల వారు మరింత సమర్థవంతంగా పనిచేస్తారు: సీఎం
- మనం చాలా పారదర్శకంగా పథకాల లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నాం: సీఎం
- ఎవరైనా మిగిలిపోతే.. ఎలా దరఖాస్తు చేసుకోవాలో చెప్తున్నాం: సీఎం

- దరఖాస్తు చేసుకున్న ఎన్నిరోజుల్లోగా పరిష్కరిస్తామో చెప్తున్నాం: సీఎం
- అయినా సరే నిజాలు దాచి కొన్ని పత్రికలు, ఛానళ్లు నెగెటివ్ ప్రచారం చేస్తున్నాయి... : సీఎం
- వాస్తవాలు, సరైన సమాచారం ప్రజల్లోకి వెళ్లేలా చూసుకోవాలి: సీఎం
- పీరియాడికల్ ఇండికేటర్స్ ఉండాలి: సీఎం
- ఆన్‌లైన్ అటెండెన్స్ చెకింగ్ ఉండాలి: సీఎం
- వాలంటీర్లకూ అటెండెన్స్ విధానం తీసుకురావాలి: సీఎం
- దీనివల్ల వాళ్లు నిరంతరం చురుగ్గా ఉంటారు: సీఎం
- పథకాలు కూడా సక్రమంగా సకాలానికి లబ్దిదారులకు  చేరుతాయి: సీఎం
- యాభై ఇళ్లకు ఒక వాలంటీర్ ఉన్నప్పుడు పథకాల అమల్లో ఆలస్యం జరగకూడదు: సీఎం
- సిస్టం కరెక్టుగా ఉంటే.. లోపాలు వెంటనే తెలుస్తాయి: సీఎం
- మనం వెంటనే ఆ లోపాలను తొలగించగలుగుతాం: సీఎం
- గ్రామ సచివాలయాలను, వాలంటీర్లను మనం ఓన్ చేసుకోవాలి: సీఎం
- 2వేలకు ఒక గ్రామ సచివాలయం ఉన్నప్పుడు మనం వేరే వ్యవస్థలపై ఆధారపడ్డంలో అర్థంలేదు: సీఎం
- ప్రజల నుంచి విజ్ఞాపనల పరిష్కారంలో నాణ్యత ఉండాలి: సీఎం
- ప్రభుత్వ పాలనను ప్రజల గడప వద్దకే చేర్చాలి: సీఎం
- పథకాల అమల్లో ఎలాంటి అవినీతి కనిపించకూడదు : సీఎం
- ఎవరైనా అవినీతికి పాల్పడితే ఫిర్యాదు చేసే విధానం, వెంటనే చర్యలు తీసుకునే విధానాలు ఉండాలి: సీఎం
- థర్డ్ పార్టీ వెరిఫికేషన్ బలోపేతంగా ఉండాలి: సీఎం
- గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థపై నెలకోసారి సమీక్షా సమావేశం: సీఎం

**గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థకు సంబంధించిన వివరాలు:**

- **గ్రామ వాలంటీర్లు 1.94 లక్షలు, వార్డు వాలంటీర్లు 0.67 లక్షలు**
- **గ్రామ సచివాలయాలు 11,160, వార్డు సచివాలయాలు 3,842**
- **గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు 1,13,623**
- **వీరిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన వారు 82.5 శాతం**
- **గ్రామ సచివాలయాలకు 100శాతం భవనాలు ఏర్పాటు, 99.7శాతం కరెంటు సౌకర్యం, 95.1 శాతం ఇంటర్నెట్ సౌకర్యం ఏర్పాటు**
- **వార్డు సచివాలయాలకు 100శాతం భవనాలు ఏర్పాటు, 99.3శాతం కరెంటు సౌకర్యం, 97శాతం ఇంటర్నెట్ సౌకర్యం ఏర్పాటు**